# కడుపు ఉబ్బరంగా ఉంటుందా.?



కడుపు ఉబ్బరం.. వినడానికి చిన్న సమస్యే అయినా అనుభవించే వారికి మాత్రం ఇదొక పెద్ద సమస్య. కాస్త భోజనం చేయగానే కడుపు బిగుతుగా మారడం, పుల్లటి తేన్పులు రావడం, కడుపులో నొప్పి. ఇలా ఎన్నో సమస్యలకు ఇది దారి తీస్తుంది. ఈ సమస్యను ఎక్కువ రోజులు అలాగే వదిలేస్తే.. మలబద్ధకం, హైపర్ ఎసిడిటీతో పాటు మరికొన్ని ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే తరచూ ఇలా కడుపు ఉబ్బరం సమస్యతో బాధపడుతుంటే కచ్చితంగా తీసుకునే ఆహారంతో పాటు, జీవనశైలిలో కొన్ని రకాల మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇంతకీ అసలు కడుపు ఉబ్బరం సమస్య రావడానికి ప్రధాన కారణం ఏంటి.? ఈ సమస్య నుంచి బయట పడాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.? లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. కడుపు ఉబ్బరం రావడానికి ఒత్తిడి, ఆందోళన, పొగతాగటం, జీర్ణకోశంలో ఇన్?పెక్షన్, చిన్నపేగులలో బ్యాక్టీరియా పెరుగుదల, పొత్తికడుపులో గ్యాస్ పేరుకుపోవడం వంటివి ప్రధాన కారణాలు చెప్పొచ్చు. అంతేకాకుండా ఇదొక పోషకాహర సమస్యగా కూడా నిపుణులు చెబుతుంటారు. అందుకే ఆహారపు అలవాట్లలో కచ్చితంగా మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఈ సమస్య తగ్గాలంటే.. సోడా, బీర్ వంటి కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే.. ఆర్టిఫిషియల్ స్వీటెనర్స్, బీన్స్, ఫ్రక్టోజ్ అధికంగా ఉండే యాపిల్స్, ఆప్రికాట్స్, అరటిపండ్లు, పీచెస్, బేరీలు వంటి పండ్లతో పాటు.. క్యాబేజీ, కాలీఫ్లవర్ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు వంటి వాటికి వీలైనంత దూరంగా ఉండడం మంచిది. ఇక ఎక్కువగా ఫ్రై చేసిన ఆహారాలు, నూనెల్లో అతిగా వేయించిన వాటికి కూడా దూరంగా ఉండాలి. మసాలాలు ఎక్కువగా తీసకోకూడదు. నాన్ వెజ్‌ను చాలా మితంగా తీసుకోవాలి.

## కాలీఫ్లవర్ ప్రయోజనాలు!



ఒక పరిశోధన ప్రకారం, కాలీఫ్లవర్ ఆకులు ప్రోటీన్, ఖనిజాలకు మంచి మూలం. ఇవి పిల్లల పెరుగుదల, అభివృద్ధికి అవసరమైనవి. పుల్లటి ఆకులను రోజూ తీసుకోవడం వల్ల పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది వారి ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్ స్థాయిని కూడా పెంచుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తంలో హానికరమైన కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. కాలీఫ్లవర్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలో అదనపు కొవ్వు పేరుకుపోకుండా చేస్తుంది. ఊబకాయం నుండి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కాలీఫ్లవర్‌లో భాస్వరం, మాంగనీస్, మెగ్నీషియం మరియు జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. కాలీఫ్లవర్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాలీఫ్లవర్‌లో ఎముకలను ఆరోగ్యంగా ఉంచడానికి తగినంత కాల్షియం ఉంటుంది. కాలీఫ్లవర్‌లోని ప్రయోజనకరమైన పదార్థాలు సూర్యుని అతినీలలోహిత కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాలీఫ్లవర్ వివిధ నరాల సమస్యలను నివారిస్తుంది. అల్జీమర్స్ లేదా డిమెన్షియా రిస్క్‌ను రెగ్యులర్ ఫుడ్ లిస్ట్‌లో ఉంచడం ద్వారా చాలా వరకు తగ్గుతుంది. కాలీఫ్లవర్ జుట్టుతో పాటు చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. జుట్టు పల్చబడటం లేదా జుట్టు రాలడం వంటి సమస్యలు ఉన్నవారికి, నిపుణులు తమ రెగ్యులర్ ఫుడ్ లిస్ట్‌లో కాలీఫ్లవర్‌ను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. జుట్టు సాంద్రతను పెంచడంలో, జుట్టును మెరిసేలా చేయడంలో ఇది చాలా ప్రభావవంతంగా పని చేస్తుందని చెబుతున్నారు. న్యూట్రిషన్, డైటెటిక్స్ విభాగం ప్రచురించిన ఒక పరిశోధన ప్రకారం.. కాలీఫ్లవర్ ఆకులు ఐరన్ గొప్ప మూలం. అటువంటి సందర్భాలలో దాని వినియోగం రక్త లోపాన్ని తొలగించడానికి ప్రయోజనకరంగా ఉంటుందని రుజువు చేస్తుంది. అనేక శాస్త్రీయ అధ్యయనాలలో రక్తహీనత చికిత్సలో కాలీఫ్లవర్ ఆకులు కూడా ప్రభావవంతంగా పరిగణించబడతాయి. ఈ ఆకులు అనేక రకాల తీవ్రమైన గుండె జబ్బుల నుండి రక్షించడానికి పని చేస్తాయి.

# పచ్చిగా ఉన్నాయని పక్కన పెట్టకండి..



అరటిపండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే రెగ్యులర్ గా తినాలని చెబుతుంటారు.. ఇది ప్రతి సీజన్‌లోనూ సులభంగా లభిస్తుంది.. సరసమైన ధరలో అందుబాటులో ఉంటుంది.. సాధారణంగా అరటిపండును పండిన తర్వాతే తింటారు.. పచ్చి అరటిపండును చాలామంది నేరుగా తినరు.. కానీ దానిలోనే పోషకాలు ఎక్కువగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అయితే దక్షిణ భారతదేశంలో పచ్చి అరటిపండు నుంచి చిప్స్, కూరలు కూడా తయారుచేస్తారు. ఇవి చాలా రుచిగా ఉంటాయి.. అయితే.. పండిన అరటిపండుతోపాటు.. పచ్చి అరటిపండు కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అరటిపండ్లలో ఫైబర్స్ ఎక్కువగా కనిపిస్తాయి.. ఇవి చెడు కొవ్వు కణాలను, అనేక మలినాలను శుభ్రపరచడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. ఫైబర్, విటమిన్ సి, విటమిన్ బి6, ప్రొవిటమిన్ ఎ, పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం, జింక్, ఫినోలిక్ సమ్మేళనాలు వంటి అనేక లక్షణాలు పచ్చి అరటిపండులో ఉన్నాయి. ఈ పోషకాలన్నీ ఆరోగ్యకరమైన శరీరానికి చాలా ముఖ్యమైనవిగా పరిగణిస్తారు. ఇంకా కావాలంటే పచ్చి అరటిపండును ఉడకబెట్టి, చిటికెడు ఉప్పు వేసుకుని తినవచ్చు. దీని వల్ల మీ పొట్ట ఆరోగ్యం చాలా బాగుంటుందని పేర్కొంటున్నారు. పచ్చి అరటిపండు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం..జీర్ణక్రియ మెరుగుపడుతుంది: పచ్చి అరటిపండ్లలో ఫైబర్, రెసిస్టెంట్ స్టార్చ్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండూ జీర్ణవ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడతాయి.మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది: పచ్చి అరటిపండు తీసుకోవడం షుగర్ పేషెంట్లకు మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ డయాబెటిక్ గుణాలు మధుమేహ సమస్యను తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది: పచ్చి అరటిపండు గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. అరటిపండులో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది.. ఇది పెరుగుతున్న కొలెస్ట్రాల్‌ను నియంత్రించగలదు. ఊబకాయం నుంచి బయటపడేలా చేస్తుంది: ఇది బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. పచ్చి అరటిపండులో ఫైబర్ ఉంటుంది.. ఫైబర్ త్వరగా జీర్ణం కాదు, దీని కారణంగా కడుపు చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. ఇది అతిగా తినడం, బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. చర్మానికి కూడా మంచిది: పచ్చి అరటిపండులో అనేక రకాల విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది ముఖంపై ముడతలను పోగొట్టడంలో సహాయపడుతుంది.

# సరికొత్త రూపంలో చికెన్ గున్యా



కరోనా వైరస్ తర్వాత వివిధ రకాల వైరస్ లు వెలుగులోకి వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తూనే ఉన్నాయి. ఈ సంవత్సరం అధిక వర్షపాతం కారణంగా మన దేశంలో వివిధ ప్రదేశాల్లో చికున్‌గున్యా కేసులు నమోదవుతున్నాయి. ఇది దోమ కాటు వల్ల వచ్చే జ్వరం, దీని లక్షణాలు చికెన్ డెంగ్యూని పోలి ఉంటాయి. అయితే ఈ వైరస్ బారిన పడిన బాధితులు రోగి కండరాలలో తీవ్రమైన నొప్పితో బాధపడతాడు. దోమ కాటు వల్ల వచ్చే చికున్‌గున్యా గర్భిణులకు కూడా విస్తరిస్తోంది. అటువంటి పరిస్థితిలో ఈ వైరస్ లక్షణాలు తల్లి నుంచి బిడ్డకు సంక్రమించినట్లు తెలుస్తోంది. అయితే ఈసారి చికున్‌గున్యా కరోనా మాదిరిగా లక్షణాలను మార్చుకుని కొత్త లక్షణాలతో వ్యాపిస్తోంది. చెన్నైలో ఓ అరుదైన వ్యాధి తెరపైకి వచ్చింది. ఓ చిన్నారి దీశ్రీఖఎని చీశీంవ ణఱంఎబంవతో బాధపడుతోంది. దీనినే చిక్ సైన్ అని కూడా అంటారు. ఈ వ్యాధి తల్లి నుండి బిడ్డకు కూడా వ్యాపించినట్లు గుర్తించారు. గర్భిణీ తల్లి చికున్‌గున్యాతో బాధపడుతుంటే దాని ప్రభావం పుట్టబోయే బిడ్డపై కూడా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాంటి సందర్భంలో గర్భం దాల్చిన చివరి రోజుల్లో తల్లి చికున్‌గున్యా బారిన పడింది. ఆ గర్భిణీ స్త్రీ ప్రసవించిన 15 రోజుల తర్వాత చిన్నారి శిశివుకు జ్వరం, ముక్కుపై నల్ల మచ్చలు రావడం ప్రారంభించిన ఉదంతం చెన్నైలో వెలుగులోకి వచ్చింది. అనంతరం చిన్నారిని స్కిన్ స్పెషలిస్టుకు చూపించారు. తల్లి చికున్‌గున్యా ఇన్‌ఫెక్షన్ కారణంగా ఈ అరుదైన చర్మవ్యాధి వచ్చిందని వైద్యులు చెబుతున్నారు. ఈ లక్షణాలు మినహా చిన్నారి బాలిక పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నదని చెప్పారు. అయితే తల్లికి వచ్చిన చికున్‌గున్యా కారణంగా ఈ లక్షణాలు శిశువుకు వచ్చినట్లు చెప్పారు. దీనికి బ్లాక్ నోస్ డిసీజ్ అని పేరు పెట్టారు. ఇది ఒక రకమైన చర్మ సంబంధిత వ్యాధి అని.. ఇందులో తేలికపాటి జ్వరంతో పాటు ముక్కుపై నల్లటి మచ్చలు వస్తాయని ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ జుగల్ కిషోర్ చెబుతున్నారు. ఈ మచ్చలు ఎక్కువగా ముక్కు చుట్టూ ఏర్పడతాయి. చాలా మంది రోగులలో ఇది చికున్‌గున్యా జ్వరం తర్వాత లేదా దానితో పాటు వస్తుంది. స్కిన్ స్పెషలిస్ట్‌ల ప్రకారం చర్మంపై ఈ మచ్చలు 6 నెలల వరకు ఉంటాయి. అయితే సరైన ట్రీట్మెంట్ తీసుకుని తగిన మందులు తీసుకుంటే ఆ మచ్చలు త్వరగా మాయమవుతాయని చెప్పారు,

## తమలపాకులు తింటే ఇన్ని లాభాలా..?



తమలపాకును విందు భోజనాల తరువాత తాంబూలంలో వాడతారు అనుకుంటే పొరబాటే. తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగించడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.తమలపాకులో కార్డియోవాస్కులర్ , యాంటీ-డయాబెటిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ,ఇమ్యునోమోడ్యులేటరీ, యాంటీ- అల్సర్, హెపాటో-ప్రొటెక్టివ్ , యాంటీ ఇన్ఫెక్టివ్ వంటి వివిధ లక్షణాలు ఉన్నాయి. ఎముకల దృఢత్వానికి తోడ్పడే కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సిలు తమలపాకుల్లో పుష్కలంగా ఉంటాయి. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. జీర్ణవ్యవస్థకు తోడ్పడుతుంది. తమలపాకులో తగిన మొత్తంలో అవసరమైన పోషకాలు ఉంటాయి.తమలపాకులను నేరుగా నమిలి తినవచ్చు. దీంతో మలబద్ధకం సమస్య దూరం చేసుకొచ్చు. తమలపాకులను యాంటీ ఆక్సిడెంట్ల పవర్‌హౌస్‌గా చెబుతారు. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడానికి, తమలపాకులను రాత్రంతా నీటిలో నానబెట్టి... ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఆ నీరు తాగితే పేగు ఆరోగ్యానికి మంచిది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తమలపాకులో కార్మినేటివ్, యాంటీ ఫ్లాట్యులెన్స్ వంటి లక్షణాలు ఉన్నాయి. ఇవి జీర్ణశయాంతర సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. ముఖ్యమైన పోషకాలు, ఖనిజాలను గ్రహించడానికి ప్రేగులను ప్రేరేపిస్తాయి. శ్వాస సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. ఊపిరితిత్తులు , ఛాతీలో ఇబ్బంది, ఉబ్బసం లక్షణాలను ఉపశమనానికి , నయం చేయడానికి ఉపయోగిస్తారు . తమలపాకుకు ఆవాల నూనె రాసి ఛాతీపై ఉంచి కొద్దిసేపు అలాగే ఉంచితే చాతీలో ఇబ్బంది తగ్గుతుంది. తమలపాకు పేస్ట్‌ను చూర్ణం రాస్తే ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుండి తక్షణ ఉపశమనం కలిగుతుంది.

## పరగడుపున లీచీ పండ్లు తింటున్నారా.. అయితే తస్మాత్ జాగ్రత్త!



లీచీ పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. చూడటానికి స్ట్రాబెరీలా ఉండే ఈ పండ్లు తినడానికి చాలా రుచిగా ఉంటాయి. ఇందులోని పోషకాలు ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంతో పాటు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడుతుందని కొందరు నమ్ముతారు. కానీ వీటిని తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లను ఎక్కువ రసాయనాలతో పండించడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పండ్లను రసాయనాలతో పండించకపోయిన ఇందులో సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. మిగతా పండ్లలా వీటిని అసలు తినకూడదు. తింటే ప్రమాదాల బారిన పడతారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి ఈ లీచీ పండ్లను తినడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు ఏంటో చూద్దాం. మిగతా పండ్లలా లీచీ పండ్లను పరగడుపున అసలు తినకూడదు. ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల కొన్నిసార్లు ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరు వ్యాపారులు లాభాలు రావాలని లీచీ పండ్లకు ఎర్ర రంగు వేసి అమ్మేస్తున్నారు. పైకి ఎర్రగా ఉన్నా, లోపల మాత్రం పచ్చిగా ఉంటాయి. ఇలాంటి వాటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. పిల్లలకు అయితే వీటిని అసలు ఇవ్వకపోవడం మంచిది. ఈ పండ్లలో ఎక్కువగా ఎక్యూట్ ఎన్‌సెఫలైటిస్ సిండ్రోమ్ ఉంటుంది. దీనివల్ల మెదడువాపు వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. లీచీ పండ్లలో విషపదార్థం ఉంటుంది. ఇది మెదడు వాపు రావడానికి కారణం అవుతుంది. వీటిని తగినంత ఉష్ణోగ్రతలో మాత్రమే ఉంచాలి. ఈ లీచీ పండ్లు 65 నుంచి 80 శాతం తేమతో ఉన్నట్లయితే ఆరోగ్యానికి హాని చేస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. లీచీ పండ్లు తిన్నప్పుడు వీటి గింజలను కొందరు తింటారు. వీటిలో విష పదార్థాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. పొరపాటున ఈ గింజలను తింటే వెంటనే శరరంలో షుగర్ స్థాయిలు పడిపోతాయి. పండు లేదా పచ్చివి తిన్న ఆరోగ్యానికి ప్రమాదకరమని వైద్యులు అంటున్నారు. గర్భిణులు అయితే వీటిని పూర్తిగా తినకపోవడం చాలా మంచిదని నిపుణులు అంటున్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110